అరచేతితో శివయ్య చిత్రం

నారాయణఖేడ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ రావి ఆకుపై చిత్రాలు వేసి అందరిని ఆకట్టుకుంటూ ఉంటారు. పలు అవార్డులు అందుకున్న శివకుమార్ శివరాత్రి ఉత్సవాన్ని పురస్కరించుకుని అరచేతిలో పరమ శివుడి చిత్రాన్ని గీసి చేతి వేళ్ల గోర్లపై శివయ్య రూపాలు ఆకులపై ప్రళయ రుద్రుని చిత్రాలు గీసి అందరిని అబ్బుర పర్చి భళారే శివకుమార్ అనిపించుకుంటున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

ఎర్రబొగడలో చిరుత సంచారం

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండలపరిధిలోని ఎర్రబొగడ గ్రామ శివారులో చిరుత పులి సంచరించినట్లు కాలి వేళ్ల ఆనవాళ్లు గ్రామస్థులు కనుగొన్నారు. గ్రామ శివారులో చిరుత పులి సంచరించిట్లు ఆనవాళ్లు గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారులు గ్రామానికి చేరుకుని చిరుత తిరిగాడిన అడుగులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

చిరుతపులి సంచారించిన కాలి ఆనవాళ్ల దృశ్యం

మాట్లాడుతున్న బండారు శ్రీకాంత్‌రావు

గజ్వేల్ గూపు రాజకీయాలు లేవు

-నర్సారెడ్డి అంటే మాకు అభిమానమే

-ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

-టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు

గజ్వేల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, ఉద్యోగాల కల్పన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నాయని, గజ్వేల్ నియోజకవర్గంలో 8 వేలకు పైగా పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, ప్రతి ఒక్క పట్టభద్రుడు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్‌రెడ్డికి క్రమ సంఖ్య-2 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. గజ్వేల్ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేవని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి అంటే మాకు గౌరవమన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం సలహాలు, సూచనలు ఇస్తే పాటిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కరి సొత్తు కాదని, కాంగ్రెస్ పార్టీలో ఇలాంటివి సహజమన్నారు. ఏదిఏమైనా అందరం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామన్నారు. అనంతరం టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న వారిని కోవర్టులు అనడం సరైందికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నర్సారెడ్డి వద్ద ఎవరు ఉన్నారనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని, అధికారం వచ్చిన తర్వాత ఏ పార్టీకి సంబంధం లేని వారిని దగ్గరకు తీయడం మంచిది కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నామని, గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు గోపాల్‌రావు, శ్రీనివాస్‌గుప్త, రాజు, క్యాసారం బాబా, మామిడి కృష్ణ, సమీర్, బంగారురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు

సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ

సిద్ధిపేట ప్రభాతవార్త ప్రతినిధి, ఫిబ్రవరి 25,

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న ఉన్నందున పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ బి.అనురాధ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు మంగళవారం పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ నెల 25 నుండి 28 వరకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాల 100మీటర్ల చుట్టూ 163 బీఎన్ఎస్ఎస్-2023 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సిపి తెలిపారు. పట్టభద్రులు, టీచర్లు పోలీసుల సలహాలు సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని తెలిపారు.

కుటుంబ సర్వే వంద శాతం పూర్తయ్యేలా చూడాలి

బిసి కమిషనర్ మెంబర్ బాల్‌లక్ష్మి

మాట్లాడుతున్న బిసి కమిషనర్ మెంబర్ బాల్‌లక్ష్మి

చేర్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆదేశాల మేరకు కుటుంబ సర్వేను వంద శాతం పూర్తయ్యేలా చూడాలని బిసి కమిషనర్ మెంబర్ బాల్‌లక్ష్మి అధికారులు ఆదేశించారు. మంగళవారం చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో అధికారుల, సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కుటుంబ సర్వేలో నమోదు కాని వారి వివరాలు పూర్తి స్థాయిలో నమోదు చేసుకునే విధంగా చూడాలని వారికి అవగాహన కల్పించారు. సమావేశంలో ఇమ్యునరేటర్లు, ఆర్పీలు, సూపర్ వైజర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పెట్టాలి

జిల్లా కలెక్టర్ మనుచౌదరి

నంగునూరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : హాస్టల్లో నాణ్యమైన సరుకులతోనే ఆహారం వండి విద్యార్థులకు పెట్టాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులు ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేశారు.హాస్టల్లోని డార్మెటరీలలో విద్యార్థులు పడుకునేందుకు ఉపయోగిస్తున్న బెడ్లను, పరుపులను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగది, స్టోర్‌రూంలను పరిశీలించి పప్పులు, బియ్యం ఇతర వంట సరుకులను పరిశీలించారు.కాంట్రాక్టర్ తక్కువ క్వాలిటీని పంపిస్తే వెంటనే తిరిగి పంపించి అధికారులకు సమాచారం అందించాలని హాస్టల్ సంక్షేమ అధికారి గణేష్‌కు ఆదేశించారు.అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా తినేలా పరిరక్షించాలన్నారు. అలాగే హాస్టల్ భవనం పైకప్పు అక్కడక్కడ పెచ్చులూడడం గమనించి వర్షాకాలంలో వాటర్ లీకేజ్ కాకుండా మరమత్తులు చేసేందుకు సంబంధిత ఇంజనీర్ చే ఎస్టిమేట్ పంపాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి హామీద్‌ను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆయా మండలాల అధికారులు,నంగునూరు తహాశాల్దారు సరిత ఉన్నారు.

హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

గజ్వేల్ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు!

-తారాస్థాయికి చేరుకుంటున్న ఒకరిపై ఒకరి విమర్శలు..ఎమ్మెల్సీ, స్థానిక ఎన్నికలపై ప్రభావం పడేనా?

గజ్వేల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది. అధికార పార్టీలోని నాయకులు గ్రూపు రాజకీయాలు చేస్తూ ఒకరిపై ఒకరు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి విమర్శలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా గజ్వేల్‌లో గ్రూపు రాజకీయాలు మానుకోవడంలేదు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కాంగ్రెస్ అంతంత మాత్రమే ఉన్నా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడంలేదు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాల వల్ల వారికి వారే విమర్శలు చేసుకుంటూ పార్టీలు భ్రష్టు పట్టిస్తున్నారని కార్యకర్తలు వాపోతున్నారు. జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి గజ్వేల్ నియోజకవర్గంలో పట్టున్ననేతగా, గతంలో గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు నాయకులు నర్సారెడ్డిపై విమర్శలు చేస్తూ పక్కకు వెళ్లడంతో గ్రూపు రాజకీయాలకు తావునిచ్చాయి. కాంగ్రెస్ పార్టీలో నర్సారెడ్డి అంటే కొందరు నేతలకు పడకపోవడంతో వేరుకుంపటి పెట్టి పార్టీలో చీలికలు తీసుకువస్తున్నారు.ఇంత జరిగినా కాంగ్రెస్ అధిష్టానం చూస్తూ ఊరుకోవడం వల్ల ఎమ్మెల్సీ, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ మనుగడ కష్టమవుతుందని పలువురు కార్యకర్తలు వాపోతున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో గత ఎమ్మెల్యేఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 60వేల పైచిలుకు ఓట్లు రాగా అదే జోష్‌తో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అధికారం వచ్చినట్లు అనిపించడంలేదు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరాలనుకునేవారు సైతం కాంగ్రెస్‌లో ఉన్న గ్రూపు రాజకీయాల వల్ల పార్టీలో చేరలేకపోతున్నారు. గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ పార్టీలో బడానాయకులు క్యూకట్టి మరీ చేరేవారని, గజ్వేల్ నియోజకవర్గంలోమాత్రం కాంగ్రెస్‌లో చేరే పరిస్థితిలో ఎవరూ కనబడడంలేదు. సొంత పార్టీలోనే గ్రూపు రాజకీయాల వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగేలా ఉందని, ఈ విషయాన్ని పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ దృష్టికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి పలుమార్లు తీసుకుపోయినప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం వినీ వినన్నట్లుగా వ్యవహరిస్తుంది. తెలంగాణ రాష్ట్రానికి గజ్వేల్‌లో సంబంధం లేనట్లుగా ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి మనుగడ లేదని అధిష్టానం పట్టించుకోవడంలేదని అనుకుంటున్నారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రాతినిధ్యం వహించడంతో కాంగ్రెస్ పార్టీ బలంగా లేకపోవడం దీనికి కారణం. గత ఎంపి, ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో గెలుపు కోసం కృషి చేసి 60 వేల ఓట్లకు పైగా సాధించి గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సత్తాచాటారు. సుమారు పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాడానికి రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంతో కష్టపడి అధికారం చేజిక్కించుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును సైతం గజ్వేల్‌లో ఓడించేందుకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి శత విధాలా ప్రయత్నం చేసినా ఫలితంలేకుండాపోయింది. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలాగే గ్రూపు రాజకీయాలు చేస్తే నియోజకవర్గంలో కాంగ్రెస్ మనుగడ కష్టంగా మారనుంది. గతంలో సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులు వాగ్వివాదానికి దిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా అధిష్టానం గజ్వేల్ నియోజక వర్గంపై దృష్టి సారించి గ్రూపు రాజకీయాలకు తెర దించేవిధంగా ప్రయత్నం చేయాలని పలువురు నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.



కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి బైఠాయించిన విలేకరులు

కలెక్టర్ కార్యాలయం ఎదుట విలేకరుల బైఠాయింపు

పాపన్నపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్ వైఖరిని నిరసిస్తూ మండల విలేకరులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 26వ తారీఖు నుంచి జరుగనున్న మహాజాతరకు సంబంధించి విలేఖరులకు ఎలాంఇ సమాచార అందించడం లేదని నల్లబ్యాడ్జీలు ధరించిన విలేఖరులు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ముందు వాపోయారు. ఆలయ పరిసరాల్లో జరిగే కార్యక్రమాల సమాచారం అందించడం లేదని, ఆలయ పరిసరాల్లో నెలకొన్న సమస్యలను ఈఓ దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విలేఖరుల నిరసనకు కలెక్టర్ స్పందిస్తూ విలేఖరులకు ఎలాంటి సమస్యలు వచ్చినా మెదక్ ఆర్‌డిఓ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఇక ముందు సమావేశాలకు సంబంధించిన సమాచారాన్ని జర్నలిస్టులకు అందేలా చర్యలు తీసుకుంటామని హామి చేశారు. అదనపు కలెక్టర్ హామితో విలేఖరులు తమ నిరసనను విరమించుకున్నారు. కార్యక్రమంలో ఐజేయూ రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటి సభ్యులు మిన్‌పూర్ శ్రీనివాస్, శివ చరన్‌సింగ్, సుమన్, నర్సింలు, మల్లేశం, భాస్కర్, శ్రీను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పందాలు

ఎఐసిసి కార్యదర్శి విష్ణునాథన్

నర్సాపూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో పార్టీలకు చెందిన క్యాండిడేట్ గ్రాఫ్ పార్టీ గ్రాఫ్ చూసి సరైన నాయకుని ఎన్నుకోవాలని అదేవిధంగా, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఏఐసిసి కార్యదర్శి విష్ణునాథన్ అన్నారు మంగళవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 56 వేల ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు.అంతేగాక కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి హాయాంలో బిసికులగణన, 2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచితబస్ ప్రయాణం,వంటి సంక్షేమ పథకాలు ప్రలకుఅందించిన ఘనత కాంగ్రెస్‌ప్రభుత్వానిదేనన్నారు..అంతేగాక విధ్యావ్యవస్థలో మార్పులు, హాస్టళ్లలో వసతులు, కల్పిందన్నారు.ప్రజలకు సంక్షేమ పతకాలనుఅందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానిరి కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పూర్తిగా ఉందని పేర్కొంటు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి టిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలు పెట్టుకొని కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఓడించేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు.ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ బలపరిచిన విద్యావంతుడైన నరేందర్ రెడ్డి గెలుపు పొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దేవర కద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు కరుణాకర్ రెడ్డి, మల్లేశం, వెంకట్ రామ్ రెడ్డి, నవీన్ గుప్తా, హకీమ్, రియాజ్, రిజ్వాన్, సురేష్ నాయక్,రాధాకృష్ణాగౌడ్ ,ఉదయ్ కుమార్ మణిదీప్, ఇలియాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విష్ణునాథన్

ఏడుపాయల జాతరకు అదనంగా మరో రూ. 2 కోట్లు

-జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు... మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీఏడుపాయల వనదుర్గా భవాని దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనంగా మరో 2 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చినట్లు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌రావు తెలిపారు. మంగళవారం మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాల్గొన్న వివిధ కార్యక్రమాలలో ఆయన మాట్లాడారు. 26వ తేదీ నుండి జరగనున్న ఏడుపాయల దేవస్థానంలో మహా శివరాత్రి జాతర ఉత్సవాలకు దాదాపు 15 లక్షల నుండి 20 లక్షల మంది రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ముందుచూపుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మరో 2 కోట్ల రూపాయల నిధులను అదనంగా తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. జాతర ఉత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, రేపటినుండి జరగనున్న ఏడుపాయల దుర్గాభవాని దేవస్థానంలో జరగబోయే మహా శివరాత్రి జాతర ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌రావు సూచించారు. స్నాన ఘట్టాల వద్ద ముందస్తు బందోబస్తుగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టాఫిక్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సూచించారు. ఎప్పటికప్పుడు జాతర ఏర్పాట్లతోపాటు జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాలపై సమీక్షించాలని ఆయన సూచించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

కొమురవెల్లిలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు

సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

సిద్దిపేట,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి

కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహాశివరాత్రి, పెద్దపట్నం సందర్భంగా కొమురవెల్లిలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ తెలిపారు. జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి సందర్భంగా వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు కంట్రోల్ రూంలో అందుబాటులో ఉంటారని అలాగే వివిఐపి,శీఘ్ర,సాధారణ దర్శనం మూడు విభాగాలుగా విభజించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దేవస్థానం పరిసరాల్లో 80 సీసీ కెమరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచి మహాజాతర ఉత్సవాలు షురూ

ప్రారంభించనున్న మంత్రి దామోదర్

పాపన్నపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మెదక్ జిల్లాలోని ఏడుపాయల మండలం నాగ్సాన్ పల్లి దండకారణ్యంలో స్వయంభువ దేవతగా భక్తు లచే నిత్య పూజలందుకుంటున్న వనదుర్గా భవాని మాత మహా జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వనదుర్గామాతను ఆయా ప్రాంతాల నుంచి 10 లక్ష లకు పైగా భక్తులు దర్శించుకోనున్నారు. దేశంలోని కాశ్మీరులోఉన్న వనదుర్గా మాత ఆలయం శిథిలావస్థకు చేరి మూతపడగా రెండవదైన తెలంగాణలోని మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్‌పల్లిలోని ఏడు పాయల వనదుర్గాభవాని మాత చరిత్ర పుటల్లో నిలిచి పోయింది. ఏడుపాయల్లో ఈ నెల 26వ తేదీనుంచి 3 రోజుల పాటు మహాజాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి జాతర ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఉత్సవాలు ప్రశాతంగా ముగిసేలా జాతర ప్రత్యేక అధికారి అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, ఈఓ చంద్రశేఖర్, అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

ఏడుపాయల జాతరకు వచ్చే భక్తులు అమ్మవారి దర్శనానికి క్యూలైన్ల ఏర్పాటు దృశ్యం

ఆలయ స్థల పురాణం...

ఏడుపాయల వనదుర్గామాత ఆలయం టూరిజం ఫెస్టివల్‌గా ప్రభుత్వం గుర్తించింది. ప్రశాంత వాతావరణంలో పచ్చని చెట్లు, గుట్టలు, రాళ్లతో నెలకొని ఉన్న ప్రాంతంలో మంజీర నది ఏడుపాయలుగా విడిపోగా మధ్యలో ఏర్పడిన గుహలో అమ్మవారు స్వయంభూవుగా కొలువుదీరి శ్రీవేదవ్యాస వశిష్ట వాల్మీకి శౌనత బృందాది మహర్షుల నివాసయోగమైన నైమి శరణ్యం పోలిన గొప్ప దండకారణ్యం ద్వాపర యుగంలో అర్జునుడి కుమారుడు పరీక్షిత్తు అక్కడికి చేరుకోగా తపోవు ధాన్యములో ఉన్న ఒక ముని కనబడటంతో దాహం తీర్చమని పరీక్షిత్తురాజు ఆ మునిని కోరగా కఠోర తప్పులో ఉన్న ముని అది గమనించకపోవడంతో కోపోద్రిక్తుడైన రాజు ముని మెడలో పాము వేసి తన రాజ్యానికి వెళ్లిపోతాడు. కళ్లు తెరిచిన ముని తన మెడలో ఉన్న చనిపోయిన పామును చూసి ఈ తుంటరి పని చేసిన వ్యక్తి పాము కాటుతో మృతి చెందాలని శాపం కారణంగా పరీక్షితు మహారాజు పాము కాటుకు గురై మృతి చెందుతాడు. పాము కాటుకు తన తండ్రి గురయ్యాడని గ్రహించిన పరీక్షితు మహారాజు కుమారుడు జనమేజయుడు పాడులపై పగ పెంచుకుని సర్పయాగం చేస్తాడు. సర్పజాతి పితామహులు సర్పయాగాన్ని ఆపేందుకు వనదుర్గా భవాని మాత స్వయంభూవుగా వెలిసి మంజీరా(గరుడ గంగా) నదిని అమ్మవారి పాదాలతో సృశించగా ఏడుపాయలుగా చీటి యాగం నుంచి వచ్చే అగ్ని జ్వాలలను చల్లార్చి సర్పజాతి వినాశనం కాకుండా కాపాడిని నది ఆ నాటికీ ఇక్కడి గుహల్లో తవ్వకాలు చేపడితే నాడు యాగం చేసిన బూడిద (భస్మం) దొరుకుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఏడుపాయలకు ఇలా వెళ్లాలి...

కర్ణాటకలోని బీదర్, నారాయణఖేడ్, జహీరాబాద్, బొడ్మట్‌పల్లి తదితర ప్రాంతాల నుంచి ఏడుపాయ లకు చేరుకోవచ్చు. రోడ్డు పక్కనే ఏడుపాయల కమాన్ మీదుగా ఆలయానికి చేరుకోవచ్చు.ఆర్టీసి బస్సులతో పాటు ప్రైవేటువాహనాల్లో ఆలయానికి చేరుకోవచ్చు. భక్తులు తమ వాహనాలను చేలిమేలకుంట, పోలీసు చెక్‌పోస్టువద్ద పార్కింగ్‌చేసి కిలోమీటరు మేర కాలి నడకన ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించు కోవచ్చు. హైదరాబాద్, సికింద్రాబాద్, బాలానగర్, నర్సాపూర్, సంగారెడ్డి, జోగిపేట ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పోతాన్‌శెట్టిపల్లి నుంచి నూతనంగా ఏర్పాటుచేసిన రోడ్డుగుండా ఏడుపాయలకు చేరుకో వచ్చు. ఏడుపాయల రెండ బ్రిడ్జి వద్ద వీరు వాహనాలను పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. వృద్దులు, వికలాంగులు, చిన్నారుల సౌకర్యార్థం 10 మినీ బస్సులను రెండు ప్రాంతాల పార్కింగ్ స్థలాల నుంచి తిప్పుతారు.

జాతరలో ఏర్పాట్లు...

ఏడుపాయల మహాజాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉండటంతో వివిఐపి క్యూలైన్లు, ధర్మదర్శన క్యూలైన్‌లు, స్నానాలు ఆచ రించేందుకు షవర్లు, మహిళలు బట్టలు మార్చుకు నేందుకు గదులు, తాగునీటి కుళాయిలు, సీసీ కెమె రాలు ఏర్పాటు చేశారు. పారశుధ్య కార్మికులను పెద్ద ఎత్తున నియమించారు. నీటి ప్రమాదాలు జరుగ కుండా గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.

పాత బొమ్మలు-విరిగిన కొమ్ములు...

వనదుర్గా భవాని మాత ఆలయం ముందు ఉన్న పాయలో ఏర్పాటు చేసిన శివలింగం ప్రతిమ పక్కన ఏర్పాటు చేయనున్న శివప్రతిమతోపాటు వివిధ రకాల ప్రతిమలు రంగు మారి పాత ప్రతిమలను ఏర్పాటు చేయడమే కాకుండా కాడెడ్ల ప్రతిమకు కొమ్ము విరిగి ఒంటి కొమ్ము ఎద్దులా దర్శనమిస్తోంది. భక్తులకు ఆధ్యాత్మికతతోపాటు ఆహ్లాదంగా చేయాల్సిన ఏర్పాట

మార్జినోళ్లు కథా సంపుటికి డాక్టర్ మాడభూషి రంగాచార్య స్మారక కథా పురస్కారం

డాక్టర్ మాడభూషి రంగాచార్య స్మారక కథాపురస్కారం అందచేస్తున్న విహారి

హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: డాక్టర్ మాడభూషి రంగాచార్య స్మారక కథా పురస్కారం 2024కు పి.శ్రీనివాస్‌గౌడ్ రచించిన మార్జినోళ్లు కథా సంపుటి ఎంపిక అయింది. మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో డాక్టర్ మాడభూషి రంగాచార్య స్మారక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కథా పురస్కార ప్రదానం కార్యక్రమంకు సుధామ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విహారి హాజరై బహుమతి ప్రదానం చేశారు. డాక్టర్ నాళేశ్వరం శంకరం మార్జినోళ్ల పుస్తకాన్ని పరిచయం చేశారు.

తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ డైరెక్టర్‌గా హరిత

తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్ హరితను గజిటెడ్ ఉద్యోగులు

గన్‌ఫౌండ్రి,ఫిబ్రవరి 25ప్రభాతవార్త: తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ డైరెక్టర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన హరితను తెలంగాణ వాణిజ్య పన్నుల గజిటెడ్ సెంట్రల్ అసోసియేషన్ ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగాకలిశారు.డైరెక్టర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన హరితను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.వాణిజ్య పన్నులశాఖ డైరెక్టర్ హరిత మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం చివరిలో ఉన్నట్లు తెలిపారు. కనుక అందరు కష్టపడి పని చేసి పన్నులు వసూళ్లు చేసి ముందుంజలో ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో టిసిటిజిఓఎ కమిటి తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌బాగ్ దేవాలయానికి విద్యుత్ దీపాలు ఏర్పాటు

శంకర్‌బాగ్ దేవాలయం వద్ద నూతన విద్యుత్ దీపాలను ఆవ్కరిస్తున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

బేగంబజార్,ఫిబ్రవరి 25ప్రభాతవార్త: మహాశివ రాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని జాంబాగ్ డివిజన్ పరిధిలోని శంకర్‌బాగ్ దేవాలయంలో కొత్త విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించారు.విద్యుత్ దీపాలను స్థానికకార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ కొత్త ఎల్ఇడి విద్యుత్‌దీపాలను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం రోజు దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రఘు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హాలీం విక్రయదారులు జాగ్రత్తలు తీసుకోవాలి -వెస్ట్‌జోన్ అధికారులు

శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాలయంలో హలీం తయారీదారులతో సమావేశమైన జోనల్ అధికారులు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రంజాన్ పర్వదినాలలో భాగంగా హాలీం విక్రయదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాలయంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు వివిధ సర్కిళ్లకు చెందిన శేరిలింగంపల్లి జోన్లలోని హాలీం విక్రయదారులందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి హాలీం తయారీలో తీసుకోవాల్సిన పరిశుభ్రత చర్యలు, వాటిని సజావుగా పంపిణీ చేయటంపై పలు అంశాలను వర్తకులకు వివరించారు. ఈ సమావేశంలో జీహెచ్ ఎంసీ పశువైద్యాధికారి డాక్టర్ విల్సన్,వెటర్నరీ అధికారి అబ్దుల్ బాసిత్, ఆయా సర్కిళ్ల అసిస్టెంట్ సిటీ ప్లానర్స్, అసిస్టెంట్ మెడికల్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉత్సాహంగా సిల్వర్‌జూబ్లి వేడుకలు

భెల్ జిల్లాపరిషత్ పాఠశాలలో సిల్వర్‌జూబ్లి ఉత్సావాలలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

పూర్వవిద్యార్థుల ఆత్మీయకలయికతో బీహెచ్ఈఎల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళకళలాడింది. రెండున్నర దశాబ్దాల తరువాత స్నేహితులంతా ఒకేచోట చేరి విద్యాభ్యాసం చేసిన పూర్వవిద్యార్థులంతా కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకుంది. భెల్ జిల్లాపరిషత్ పాఠశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అప్పుడు పాఠాలు నేర్పించిన ఉపాధ్యాయులను పిలిచి శాలువాలు, పూలదండలు, మొక్కలు, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థుల తీరును చూసి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు మరింత ఉన్నతంగా ఎదగాలని, మరిన్ని గొప్ప ఆశ:యాలను పూర్తిచేసుకోవాలని కోరారు. పూర్వవిద్యార్థుల ఆటపాటలతో సిల్వర్ జూబ్లి కార్యక్రమాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో విద్యార్థులు తమ స్నేహితులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భెల్ జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

నేడు పురానాపూల్ శివాలయంలో మహాశివరాత్రి

-భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు పూర్తి

గోషామహల్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పురానాపూల్ శివాలయం శోభయమానంగా ముస్తాబయింది.సుమారు రెండు వందలపైబడి చరిత్ర కలిగిన ఈ శివాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. జంటనగరాలలోని శివాలయకన్న ఈ శివాలయం అత్యంత ప్రాచీనమైనదనిస్థానికులు,భక్తులు నమ్ముతుంటారు.కేవలం మహాశివరాత్రికే కాకుండా ప్రతి సోమవారం నగరంలోని వివిధ ప్రాంతాలనుంచి శివభక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు.పూర్వం హైదరాబాద్ సంస్థానాన్ని పాలించిన ననసీరుదౌల్లా కాలంలో ఈ ఆలయం నిర్మాణం జరిగిందని చరిత్ర కథనం ననసీరుదౌల్లా పరిపాలనలో సైనికుడుగా భక్తావర్‌సింగ్ అనే వ్యక్తి పని చేసే వారు హైదరాబాద్‌కు 22 కిలో మీటర్ల దూరంలో నేటి మీర్‌ఖాన్‌పేట (ఇబ్రహీంబాగ్) లో భక్తావర్‌సింగ్ నివాసం ఉండేవాడు.అతని ఇంట్లోని బావిలో ఓరోజు శివలింగం,అంజనేయస్వామి,శేషానాగ విగ్రహాలు బయల్పడ్డాయి.అదే రోజు రాత్రి భక్తావర్‌సింగ్ కలలో శివుడు ప్రత్యక్షమై శివాలయాన్ని నిర్మించాలని కల్లలో చెప్పినట్లు కథనం.అయితే మూసినది ప్రక్కన నది అనుకుని ఉన్న స్థలంలో శివాలయం నిర్మించి బావిలో బయల ప్పడిన విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేయాలని శివుడు ఆదేశించినట్లు కథనం.అప్పట్లో జంటనగరాలకు ఒకే ఒక్కవంతెన అయిన పురానాపూల్ కింద మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆలయ నిర్మాణానికి అనువైన ప్రాంతంగా గుర్తించిన భక్తావర్‌సింగ్ అక్కడ చిన్న ఆలయాన్ని నిర్మించారు.ననసీరుదౌల్లా గొల్కొండ సంస్థానం నుంచి పురానాపూల్ వంతెన మీదుగా పాతనగరంలోకి రాకపోకలు సాగించేవారు.ముస్లీం సోదరులు ఫీర్లపండుగ నిర్వహించిన అనంతరం పీర్లను శాంతింప చేయడానికి మూసినదికి వచ్చేవారు.అనంతరం శివాలయంలో విశ్రాంతి తీసుకుని వెళ్లేవారు.ఓ రోజు అటుగా వెళుతున్న నవాబు ననసీరుదౌల్లా ఈ విషయం గమనించి శివాలయం వద్దకు వెళ్లి హిందువుల అభిమానానికి ముగ్గుడై భక్తావర్‌సింగ్‌కు శివాలయాన్ని విశాలంగా నిర్మించాలని ఆదేశించారు.అప్పట్లో నవాబు ఆలయానికి మూడు ఏకరాల భూమిని భక్తావర్‌సింగ్‌కు విరాళంగా ఇచ్చినట్లు కథ ప్రాచుర్యంలో ఉంది. వంశపారంపర్య ంగా ఆలయ నిర్వాహణ జరుగుతుంది.పురానాపూల్ వంతెన కింద ఉన్న శివాలయం పురానాపూల్ వంతెనకు సమానంగా గోపురం నిర్మించారు.ఆలయం రెండు అంతస్థులుగా,రాళ్లు,సున్నంతో నిర్మించారు.ఆలయం ముఖద్వారం వద్ద నటరాజ్‌స్వామి విగ్రహా ం,పెద్ద కమాన్,శివుని మెడలో సర్పం ముడ్చుకుని దర్శనం ఇస్తుంది.1098 మూసి వరదలో వరద నీరు గోపురం మీదుగా వెళ్లినప్పటికి ఎటువంటి ముప్పు వాటిల్లేందని చెబుతారు.శివరాత్రి రోజున తెల్లవారు జామున 3గంటలనుంచే విశేష పూజ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు.రుద్రాభిషేకం,ప్రత్యేక హారతి తదితర పూజాదికాలను నిర్వహిస్తామ నిర్వాహకులు తెలిపారు.వివిధ ప్రాంతాలనుంచి వచ్చేభక్తులు బుధవారం తెల్లవారు జామునుంచే తరలి వస్తుంటారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంటారు.దీనికితోడు సాధారణ రోజులలో ఉదయం,మధ్యాహ్నం సాయంత్రం,రాత్రి వేళ్లలో ప్రత్యేక హారతులను ఇస్తుంటామన్నారు.ఈ ఆలయంలో శివుని పూజించే వారికి కోరిన వరాలను ఇస్తుంటారని బలంగా భకులు నమ్ముతుంటారు.బుధవారం తెల్లవారు జాము నుంచి మొదలుకుని గురువారం తెల్లవారు వరకు ఆలయంలోప్రత్యేక పూజలను నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం భక్తులకు అన్నదానం చేయడంజరుగుతుందని నిర్వాహకులు.ఈశివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించేందుకుగాను వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.రంగు రంగుల విద్యుత్ దీపాలతోఆలకరించారు

నిజాంపేట కార్పొరేషన్‌లో ప్రజల నీటి కష్టాలు..

నిజాంపేట్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

దాదాపు రెండు లక్షల పైగా జనాభా కలిగిన నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో గుక్కెడు నీళ్ల కోసం కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రజలు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. అలాగే నిజాంపేట కార్పొరేషన్‌లో వివిధ గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు, నూతన కాలనీలు బస్తీలు పెద్ద సంఖ్యలో పెరగడంతో ప్రజలకు సరిపడా నీటిని సరఫరా చేయడానికి బదులుగా వివిధ కారణాలతో జలమండలి నీటి సరఫరాను తగ్గిస్తూ వస్తుందని సెల్ఫ్ ఫండెడ్ స్కీం కింద దాదాపు ఒక్కొక్క అపార్ట్మెంట్ 10 నుండి 15 లక్షలు పెట్టి నల్లా కనెక్షన్ తీసుకున్నప్పటికీ సరిపడ నీళ్లు అందడం లేదు. కానీ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి వాటర్ ట్యాంకర్ల ద్వారా మాత్రం వారికి నచ్చినట్టుగా నీళ్లను అమ్ముకుంటున్నారని అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నట్టుగా ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్‌లోని ప్రజల అవసరాలకు తగినట్టుగా నీళ్లను అందించకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రతిరోజు దాదాపు 2000 ట్యాంకర్ల వరకు ప్రైవేట్ ట్యాంకర్ల నుండి నీళ్ల సప్లై జరుగుతుందని ఇప్పుడు కొత్తగా ట్యాంకర్లకు అదనంగా ఫీజులు కట్టాలని అధికారులు ఆంక్షలు పెట్టడంతో వారు నీటి సరఫరాను నిలిపివేశారు.

గత రెండు రోజులుగా ప్రైవేటు ట్యాంకర్లపై ఆధారపడిన వివిధ అపార్ట్మెంట్లో వాసులు నీళ్లు లేక ఇబ్బందులకు గురి అవుతు న్నారని వేసవి పెరిగి నీటి కొరత ఏర్పడిన ఈ సందర్భంలో ప్రవేట్ వాటర్ ట్యాంకర్ల పైన ఆంక్షలు విధిం చడం వలన ఆ భారం సామాన్య ప్రజలపైన పడుతుందని అధికారులు ముందు చూపుతో వ్యవహరిస్తూ అక్రమ నీళ్ల దందాకు చెక్కు పెడుతూనే రాబోయే వేసవి కాలాన్ని దృష్టి లో పెట్టుకొని వివిధ కాలనీలోని ప్రజలకు, కార్పొరేషన్ అవసరాలకు ప్రతిరోజు 50 ఎంజీడీ నీళ్లను తక్షణమే మంజూరు చేసి కార్పొరేషన్ లోని అన్ని ప్రాంతాలకు రోజు వారీగా మంచినీళ్లు ఇవ్వాలని క్యాన్ నెంబర్స్ బిల్లుల సమ స్యను పరిష్కరించాలని లేదంటే నిజాంపేట హెచ్ఎండ బ్ల్యూఎస్ జిఎం ఆఫీస్ వద్ద వివిధ కాలనీ ప్రజలతో ధర్నా నిర్వహిస్తామని భారతీయ జనతా పార్టీ తరఫున నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు.

డంపింగ్ యార్డుగా ఎన్టీఆర్ స్టేడియం

-చెత్తను వెంటనే తొలగించాలి

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

చెత్త డంపింగ్‌తో దుర్వాసన వెదజల్లుతున్న ఎన్టీఆర్ స్టేడియం

ముషీరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంతో డంపింగ్‌యార్డుగా తయారయిన ఎన్టీఆర్ స్టేడియంను వెంటనే శుభ్రపరిచి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి. సాయిబాబా డిమాండ్ చేశారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మహోన్నతమైన ఆశయంతో 2001లో చంద్రబాబునాయుడు నిర్మించిన ఎన్టీఆర్ స్టేడియం గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నాశనం అయిందని ఆరోపించారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారిక కార్యక్రమాలకు వేదిక లాగా ఎన్టీఆర్ స్టేడియంను అద్దెలకు ఇచ్చుకుంటూ ఆదాయాన్ని దిగమింగుతున్నారు తప్ప దాని అభివృద్ధిపై దృష్టి పెట్టటం లేదని ధ్వజమెత్తారు. ఎక్కడో జానావాసాలకు దూరంగా ఉండాల్సిన డంపింగ్‌యార్డ్‌ను నగర నడిబొడ్డున ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో పెట్టటంతో, అక్కడ చెత్త నిండిపోయి, స్థానిక ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలకు ఎటువంటి క్రీడా ప్రాంగణం అందుబాటులో లేని కారణంగా నిర్మించిన ఎన్టీఆర్ స్టేడియంను ఈ విధంగా దుర్వినియోగం చేయటం విచారకరమని అన్నారు. క్రీడలపై ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే క్రీడా ప్రాంగణాన్ని ఈవిధంగా నాశనం చేస్తారా అని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ అధికారులు ఎన్టీఆర్ స్టేడియం పట్ల నిర్లక్ష్యాన్ని వీడాలని సూచించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎన్టీఆర్ స్టేడియాన్ని శుభ్రపరిచి, సెక్యూరిటీని నియమించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, తడక వినోద్, భాను ప్రకాష్, సత్యనారాయణ, కృష్ణస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి : ఉపకులపతి డా.జ్ఞాన ప్రకాష్

అత్తాపూర్ ఫిబ్రవరి25,ప్రభాతవార్త : విద్యార్థులు విద్యా, క్రీడల్లో రాణిస్తూ దేశం గర్వించే ఉత్తమ పౌరులుగా ఎదగాలని పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ జ్ఞాన ప్రకాష్ పిలుపునిచ్చారు. పశువైద్య విశ్వవిద్యాలయంలో శనివారం ప్రారంభమైన మూడవ ఇంటర్ కాలేజిట్ క్రీడా సాహితీ మరియు సాంస్కృతిక పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి డాక్టర్ జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సరి సమానంగా క్రీడల్లోనూ రాణించాలని క్రీడల వలన వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని తెలియజేశారు.బోధన బోధనేతర సిబ్బందికి కూడా క్రీడలు పని ఒత్తిడిని దూరం చేసే మెడిసిన్ వలే పనిచేస్తాయని, నిత్యం క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీరక మానసిక దృఢత్వం పెరిగి దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరబోవని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ క్రీడలను క్రమం తప్పకుండా నిర్వహించడానికి కృషి చేస్తానని ఉపకులపతి హామీ ఇచ్చారు. అనంతరం ఈ సందర్భంగా విజేతలకు బహుమతులనుందించారు. విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ వివిధ కళాశాలల నుండి ఈ స్పోర్ట్స్ మీట్ కి విచ్చేసి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను మరియు అధ్యాపకులని అభినందించారు. ప్రతిరోజు చదువుతోపాటు కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించడం వలన మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందిస్తాయని తెలియజేశారు. విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... ఈ ఈ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు అధ్యాపకులకు ఈ స్పోర్ట్స్ మీట్ ఎన్నో మధురానుభూతుల్ని మిగిల్చిందని తెలియజేశారు. ఈ క్రీడల్లో విద్యార్థులు ప్రదర్శించిన స్పోర్ట్స్ మ్యాన్షిప్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఓడిపోయిన విద్యార్థులు నిరుత్సాహ పడకుండా అసలు క్రీడల్లో పాల్గొనడమే మొదటి విజయం అని పిలుపునిచ్చారు. ఈ క్రీడల్లో పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్, మామునూరు, కోరుట్ల, కామారెడ్డి మరియు పెబ్బేరు కళాశాలల నుండి 250 విద్యార్థినీ విద్యార్థులు 100 బోధన సిబ్బంది మరియు 75 బోధినేతర సిబ్బంది పాల్గొన్నారు.రాజేంద్రనగర్ కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ క్రీడలు విజయవంతంగా నిర్వహించడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి పశువైద్య కళాశాల అసోసియేట్‌న్ డాక్టర్ మాధురి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

యోగాతోనే శారీరక,మానసిక దారుఢ్యం: ఖాసీం

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : నిత్యం యోగా చేయటం ద్వారా శారీరక,మానసిక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చని గుల్‌మోహర్‌పార్క్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మీర్ ఖాసీం అన్నారు.యోగా తో ఏకాగ్రత కూడా పెరుగుతుందని, ప్రతిఒక్కరూ రోజుకు గంట యోగాకు కేటాయించాలని ఆయన కోరారు. పతంజలి ఉచిత యోగా 7 వార్షికోత్సవ దినోత్సవం సందర్భంగా గుల్‌మోహర్‌పార్క్‌లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్ ఖాసీం మాట్లాడుతూ..మానవజీవన యానంలో రోగాలు వచ్చాక నయం చేసుకోవడం కంటే రాకుండా నిరోధించుకోవాలని సూచించారు. నిత్యం యోగా చేయటం ద్వారా బీపీ,షుగర్,క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలను నియంత్రించవచ్చని యోగా గురు సురేందర్ పటేల్ నూనె తెలిపారు. ఏడేళ్ల నుంచి గుల్‌మోహర్‌పార్క్‌లో నిత్యం ఉచిత యోగా తరగతులను నిర్వహిస్తున్నామని, అందరిలో యోగాపై అవగాహన రావాలని యోగా గురు గారెల వెంకటేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీనగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్, గుల్‌మోహర్‌పార్క్ కాలనీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌కుమార్, సీనియర్ సభ్యులు అన్నపూర్ణ, లక్ష్మి, ఉదయకుమారి, దీప,రాజేంద్రప్రసాద్,రవికాంత్; నాగేశ్, శ్రీశైలం,సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

గుల్‌మోహర్‌పార్క్‌లో యోగావార్షికోత్సవంలో పాల్గొన్న యోగాగురు,విద్యార్థులు

లక్ష మందితో నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం

-తెలంగాణ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్

రజక కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఏ ఎల్ మల్లయ్య చితపటానికి నివాళులు అర్పిస్తున్న మెట్టు సాయికుమార్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, గడప శ్రీహరి తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగాలో గంగపుత్రుల సత్తా ఏంటో చూపించే విధంగా లక్ష మందితో హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని తెలంగాణ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్ పిలుపునిచ్చారు. గంగపుత్రలంతా ఐక్యంగా ఉన్నారని సంకేతం ఇచ్చే విధంగా సభను నిర్వహించడానికి ముందుకు రావాలన్నారు. మంగళవారం తెలంగాణ ప్రదేశం గంగపుత్ర సంఘం గంగపుత్ర విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రజక కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఏ ఎల్ మల్లయ్య రెండవ వర్ధంతి సభ తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గడప శ్రీహరి అధ్యక్షతన బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ బీసీ ఉద్యమ నిర్మాణాల్లో ప్రముఖ పాత్ర వహించిన గొప్ప వ్యక్తి ఏఎల్.మల్లయ్య అని అన్నారు. రాష్ట్రంలో గంగపుత్రులు రాజకీయంగా ఎదుగుదలకు సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఏఎల్ మల్లయ్య ఆశయ సాధనకు తనవంతు కృషి చేస్తానని, ఆయన చూపిన బాటలో పయనిస్తానని అన్నారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ చేశారని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతో కలిసి జాతి ప్రయోజనం కోసం ఆయన పాటు పడ్డారు, తన కుటుంబం కంటే జాతి ప్రయోజనాలకే అని ఎక్కువ సమయం ఇచ్చాడు.జాతీయ మత్యకారుల హక్కుల పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడుగా, సెంట్రల్ బోర్డు ఫిషరీస్ మెంబర్‌గా. ఏఎల్ మల్లయ్య దేశవ్యాప్తంగా మత్స్యకారుల కోసం చేసిన సేవలు చిరస్మరణీయం. ప్రదేశ్ గంగపుత్ర సంఘాని పటిష్టమైన సంఘంగా తీర్చిదిద్దారన్నారు.బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల లోని బీసీ ప్రజానికి బీసీ ఉద్యమ నిర్మాణాల్లో ప్రముఖ పాత్ర వహించిన ఏఎల్.మల్లయ్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, మురళీమనోహర్, బాగయ్య, ఈస్ట్‌జోన్ అదనపు డీసీపీ నరసయ్య, ఏసీపీ సంపత్‌కుమార్, పూస నరసింహ, లక్ష్మణ్, మల్లేశ్ పాల్గొన్నారు.

శాస్త్రీయసంగీతం ప్రవహించడానికి కారకులు రామకృష్ణయ్య పంతులు

సంగీత కళాకారులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: ఈ ఆధునిక కాలంలో కూడా శాస్త్రీయ సంగీతం శాస్త్రబద్ధంగా అజరామరంగా ప్రవహిస్తున్నది అంటే ఇందుకు ప్రదాన కారకులు గాయక సార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అన్నారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సారంగీ మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో 'సుమధుర సుస్వరాల రాగమంజరి' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఓలేటి పార్వతీశం హాజరై ప్రసంగించారు. యువకళావాహిని సంస్థ అధినేత లంకలక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ గాయని, నంది అవార్డుగ్రహీత సురేఖామూర్తి, రచయిత్రి, గాయని టీవీ.సుందరవల్లి శ్రీదేవి, ఆలిండియా రేడియో గాయనీ అరవపల్లి శ్రీదేవి, నాట్యకళాకారిణి స్వామి భాగవతుల, అకాడమి అధ్యక్షురాలు కె.సుప్రియ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ రామకృష్ణయ్య త్యాగరాజు శిష్యులలో మూడవ తరం వంశానికి చెందినవారని, శాస్త్రీయ సంగీతం పుట్టుపూర్వోత్తరాలు మనకు తెలియవని, మనకు తెలిసినంతవరకు త్యాగరాజస్వామి నుంచి సంగీతం వస్తుందని అనుకుంటామని, కాని ఇది ఇంతకాలం ఇన్ని శతాబ్దాలు, దశాబ్దాలు నిరంతరాయం ప్రవహించింది, ఆయన శిష్యవర్గంలో ఉండే చావడీ, సుసర్ల దక్షిణామూర్తి, పారుపల్లి వారు సంగీత గంగను ప్రవహింపచేశారన్నారు. నిన్నా మొన్న మనకు తెలిసిన మంగళంపల్లి బాలమురళీకృష్ణ, అన్నవరపు రామస్వామి ఇలాంటి మహనీయులందరు వర్తమానతరానికి సంగీతాన్ని ప్రవహింపచేస్తున్నారన్నారు. త్యాగరాజస్వామి వారు అందించిన సంగీత సంప్రదాయాన్ని ఈ లోకంలో ప్రవహింపచేశారో నేటికి అంది శాశ్వతంగా ప్రవహింపచేయడానికి కారకుడైన వ్యక్తి పారుపల్లి రామకృష్ణయ్య పంతులు అని అన్నారు. కార్యక్రమానికి ముందఉ సుప్రియ చక్రవర్తి శిష్యబృందం నిర్వహించిన 'సంగీత కార్యక్రమం' అద్భుతంగా సాగింది. మృదంగంపై సుసర్ల శర్మ, వయోలిన్‌పై కె.శ్రీనివాసాచార్యులు వాద్యసహకారాన్ని అందించారు.

వైఎంసిఎ అధ్యక్షునిపై కేసు నమోదు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: సికింద్రాబాద్ వైఎంసీఏ లోని కొంత భాగాన్ని ఓ వ్యక్తికి ఒప్పందం ప్రకారం లీజ్ రూపంలో ఇవ్వగా గడువు ఉండగానే ఖాళీ

శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన పార్థివేశ్వరాలయం

గజ్వేల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త): మహా శివరాత్రిని పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్‌లోని పురాతన ఆలయమైన శ్రీ పార్థివేశ్వరస్వామి దేవాలయం ఉత్సవాలకు ముస్తాబైంది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ పురాతనమైన పుట్టులింగం కొలువైన పార్థివేశ్వరస్వామి ఆలయం శివరాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. భక్తులు కోరిన కోరికలు నెరవేరే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పార్థివేశ్వరస్వామి ఆలయం ఎంతో మహిమా నిత్యమని, పుట్టు లింగం స్వయంభువుగా వెలసిన స్వామివారు ప్రతి సంవత్సరం చింతాకు అంత పెరుగుతుందని, పవిత్రమైన ఆలయాన్ని దర్శించు కొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని భక్తులకు సూచించారు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ

మాట్లాడుతున్న సిఐ శ్రీను

చేర్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని చేర్యాల సిఐ శ్రీను తెలిపారు. మంగళవారం మండలంలోని ముస్త్యాల మోడల్ స్కూల్‌లోని విద్యార్థిని,విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై సిఐ అవగాహన కల్పించారు. చదువుకునే వయసులో ఎలాంటి చెడు ఆలోచనలకు తావివ్వకుండా ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని ఇష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అపరిచిత వ్యక్తులపట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ భిక్షం, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీం బృందం తదితరులు ఉన్నారు.

జాలపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎస్సై

ధూళిమిట్ట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మండలంలోని జాలపల్లి గ్రామాన్ని ఎస్సై షేక్ మహబూబ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల అప్రమత్తండా ఉండాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని గ్రామ ప్రజలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరు స్నేహ భావంతో కలిగి ఉండాలన్నారు. ఎన్నికలను అడ్డుపెట్టుకుని గొడవలు సృష్టించొద్దని శాంతియుత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైన అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేసి తెలపాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు స్ప్రింగ్ బోలార్డ్ డార్క్‌ఐల ఏర్పాటు

అంతారం గేట మూలమలుపు వద్ద స్ప్రింగ్ బోలార్డ్ డార్క్ ఐలను ఏర్పాటు చేయించిన పోలీస్ అధికారులు

కౌడిపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి ఆదేశానుసారం నర్సాపూర్ సిఐ ఎ.జాన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలో జాతీయ రహదారిపై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి స్ప్రింగ్ బోలార్డ్ డార్క్ ఐలను మంగళవారం ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతు ప్రతి ఆదివారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఏడుపాయల వనదుర్గాదేవి, మెదక్ పట్టణంలోగల చర్చికి పెద్ద ఎత్తున భక్తులు హనాలలో ప్రయాణించి, మూలమలుపుల వద్ద రోడ్డు ప్రమాదాలకు గురైతున్నారు. ఇక మీదట మూలమలుపుల వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్లాస్టిక్‌తో తయారు చేసిన ఫిక్సబుల బోలార్డ్, స్ప్రింగ్ బోలార్డ్ డార్క్ ఐలను బిగించినట్లు ఆయన తెలిపారు. వాహనదార్లు వేగంగా వెళ్లి మూలమలుపుల వద్ద బిగించిన బోలార్డ్ డార్క్‌ఐలను ధ్వంసం చేస్తే వారిపై కఠినమైన శిక్షలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరి తోపాటు పోలీస్ సిబ్బ ంది పాల్గొన్నారు.

యూరియ కొరత సృష్టిస్తే లైసెన్స్‌లు రద్దు : ఎవో

కౌడిపల్లిలో ఏరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన ఎవో స్వప్నజాదెవ్

కౌడిపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండలంలో యూరియా తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని కాని ఉద్దేశ పూర్వకంగా డీలర యూరియ ఎరువుల కొరత సృసి స్తే, లేదా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధరల కంటే అధికంగా విక్రయించిన వారి డీలర్ లైసెన్స్‌లు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె హెచ్చరించారు. మంగళ వారం నాడు మండల కేంద్రంలోని భాగ్యలక్ష్మి డీలర్‌ను ఎవో స్వప్నజాదేవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతు డీలర్లు వ్యవసాయ శాఖ సిబ్బంది సమక్షంలో యూరియా ఎరువు అమ్మకాలను తీసుకెళ్లాలని భాగ్యలక్ష్మి వ్యాపారులకు తెలియజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈమె తోపాటు ఎఈఓ తదితరలు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

వర్గల్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలోని శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకములు, అన్నపూజ, రుద్ర నవగ్రహ హవనములు, ప్రదోష పూజ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అర్చకులు త్రిగుల్ల విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో శివాలయ నిర్మాణ దాత కృష్ణారావు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రమేష్‌శర్మ, గోపాలకృష్ణశర్మ, నాగరాజుశర్మ, రామశర్మతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

హోమం నిర్వహిస్తున్న అర్చకులు

సామాజిక తనిఖీకి సహకరించాలి : ఎంపిడివో

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త): ఉపాధిహామీ పథకంలో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో తనిఖీ నిర్వహిస్తుందని, వారికి ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని జగదేవ్‌పూర్ ఎంపిడిఓ బి.యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది తనిఖీ బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 29 గ్రామపంచాయతీల్లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1.91 కోట్ల పనులు జరిగాయని, వాటికి సంబంధించిన రికార్డులను పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది అందించాలన్నారు. దాదాపు వారం రోజుల పాటు గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం పర్యటించి గత సంవత్సరంలో చేపట్టిన పనులను పరిశీలించి సిబ్బంది పనితీరు, చేపట్టిన పనుల వివరాలను పరిశీలించి చివరి రోజు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు తనిఖీ నివేదికలు చదివి వినిపిస్తారని, అదేవిధంగా అన్ని గ్రామాల్లో తనిఖీ అనంతరం మండల స్థాయిలో సమావేశం నిర్వహించి నివేదికలు గ్రామాల వారీగా వెల్లడిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి.ఖాజా మొయినొద్దీన్, ఎస్ఆర్‌పి స్వామి, డిఆర్‌పిలు శిరీష, మమత, రాజు, అనిల్, ఎపిఓ శైలజ, ఈసి సుధాకర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ యాదగిరి

రామరాజుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

మర్కుక్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అంగడికిష్టా పూర్ గ్రామంలోగల శ్రీఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ రామకోటి రామరాజుకు ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాములుగౌడ్ మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గడీల వెంకటేశం, మీసాల శ్రీనివాస్ ఉన్నారు.

మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రామచంద్రాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఏప్రిల్ 21, 22న తేదీలలో రంగారెడ్డి శంశాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీఉసి జిల్లా అధ్యక్షులు నీరుడి సాయిలు పిలుపునిచ్చారు. మంగళవారం బిహెచ్ఈఎల్ ఏఐటీయుసి యూనియన్ కార్యాలయంలో మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయిని ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరాజ్యం, సి ప్రవీన్, ముసలయ్య, సుబ్బారావు, రాజు, నాగేష్ యాదవ్, సతీష్ పాల్గొన్నారు.

చాల్కి జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులైన విద్యార్థులు

చాల్కి జడ్పీహెచ్ఎస్‌లో స్వయంపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

న్యాల్‌కల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని చాల్కి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. తోటి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఒక రోజు పాఠాలు భోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, మీనా, ఫయాజుద్దీన్, సిద్దయ్య, వసంతరావు, నాగరాణి, శంసాద్, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

కేతకి ఆలయంలో కొనసాగుతున్న జాతర ఉత్సవాలు

ఝరాసంగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం శేష వాహన సేవను నిర్వహించారు. ఉత్సవాల్లో దేవాదాయ ధర్మాదాయ ఇన్స్‌పెక్టర్ రంగారావు, ఆలయ ఇఓ శివరుద్రప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, నాయకులు ఈదులపల్లి శేఖర్ పాటిల్, కే మాలయ్యస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు బసయ్యస్వామి, శివప్రసాద్‌స్వామి, రికార్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 26న కేతకి ఆలయానికి ఆఆ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కల్గకుండా చూస్తామని డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. జాతర ఉత్సవాలకు ఇద్దరు సిఐలు, 9 మంది ఎస్ఐలు, ఎఎస్ఐలు, పోలీసుసిబ్బందితో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

శ్రీ కేతకి ఆలయంలో శేషవాహన సేవను నిర్వహిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య

ఇంటి పన్నులు వసూలు చేయాలి

మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులను వసూలు చేయాలని తెలిపారు. అలాగే ఇంటి నెంబర్ లేని గృహాలు, వాణిజ్య సముదాయాలకు ఇంటి నెంబర్ తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఆర్ఐ, ఎస్ఐ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన చౌటకూరు జడ్పీహెచ్ఎస్ దృశ్యం

చౌటకూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పుల్‌కల్, చౌటకూరులలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. పుల్‌కల్‌లో పట్టభద్రులు 365 మంది, ఉపాధ్యాయులు 26 మంది, చౌటకూరులో పట్టభద్రులు 273 మంది, ఉపాధ్యా యులు 18 మంది ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కును పొంది ఉన్నారు. ఎన్ని కలు ప్రశాంతంగా పారదర్శకంగా సాగేందుకు జోగిపేట సిఐ అనిల్‌కుమార్, పుల్‌కల్ ఎస్ఐ క్రాంతికుమార్‌పాటిల్ ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహిస్తున్నారు.

108 ఈఎంటీకి ఆర్థిక సహాయం

పుల్‌కల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన 108 ఈఎంటీ బోయిన నవీన్ కుటుంబానికి సిబ్బంది ఆర్థికసహాయం అందచేశారు. ఈఎంటీగా సేవలందిస్తున్న బోయిని నవీన్ కడుపునొప్పి భరించలేక ఈ నెల 17న పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. ఈఎంటీ నవన్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుసుకున్న ఆయా జిల్లాల్లో 108 అంబులెన్స్‌పై విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మంగళవారం తలా కొంత వేసుకుని నవీన్ తల్లిదండ్రులకు 50వేల 100 రూపాయలను అందంచి మేమున్నాం అని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో అంబులెన్స్ పైలేట్లు జగన్, కృష్ణారెడ్డి, దేవగౌడ్, సాయి, ఏఎఫ్ఈ అనిల్, ఎఫ్ఎస్‌హెచ్ గోపాల్, ఈఎంటీలు విజయ్‌కుమార్, 102 పైలెట్లు నవీన్, బన్నీ పాల్గొన్నారు.

అంగన్‌వాటీచర్లు సమయపాలన పాటించాలి : డిడబ్ల్యూవో

నర్సాపూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలన పాటించాలని డిడబ్ల్యుఓ హైమావతి అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. పిల్లలకు ఆట,పాటల ఫ్రీ స్కూల్ విద్యా బోధన చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. టీచర్లు ప్రతిరోజు ఆన్లైన్ సమస్యలు ఉంటే సూపర్వైజర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఓ హేమభార్గవి, ఆయామండలాల సూపర్‌వైజర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న డిడబ్ల్యుఓ హైమావతి

నర్సాపూర్‌లో 9వ రోజుకు చేరిన రిలే నిరహార దీక్షలు

దీక్షలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ ,విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు తదితరులు

నర్సాపూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని ప్యారానగర్‌లో నిర్మిస్తున్న జిహెచ్ఎంసి డంప్‌యార్డ్‌కు వ్యతిరేకంగా నర్సాపూర్ పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది. ఈరోజు నిర్వహించిన దీక్షలో నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ మేరకు ఈ రిలే నిరాహార దీక్షకు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మనుమయ సంఘం తమ మద్దతు తెలిపింది, ఈ మేరకువిశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మనుమయ సంఘం నర్సాపూర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ హటావో నర్సాపూర్ బచావో రిలే నిరాహార దీక్షలో నినాదాలు చేశారుఅనంతరం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మనుమయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి మాట్లాడుతూ నర్సాపూర్ అటవీ ప్రాంతంలో డంపుయార్డు నిర్మించినట్లైతే నర్సాపూర్ రాయరావు చెరువు, ఈ ప్రాంతమంతా కలుషితమవుతుందన్నారు. ఈమేరకు ప్రభుత్వం వెంటనే ఈ డంపుయార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అఖిల పక్షం నాయకులు గోడ రాజెందర్, లోక్‌సత్తా నాయకులు మిర్యాల శేఖర్, నాగేందర్‌గౌడ్ లతో పాటు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ, మనుమయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కమ్మరి కృపాచారి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు వడ్ల నరేందర్ చారి, సీనియర్ సభ్యులు అంజయ్యచారి, శ్రీరాముల చారి, సదానంద్‌చారి, మురళీధర్ చారి, వెంకటేష్ చారి, మహేష్ చారి, అనిల్ చారి, వీరేశం చారి, ప్రవీణ్ చారి, అంజనేయులు చారి, బ్రహ్మం చారి, లింగంచారి తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం

ఎఐసిసి ప్రతినిధి విశ్వనాథ్

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త: కాంగ్రెస్‌ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ఎఐసీసీ ప్రతినిధి విశ్వనాథ్ అన్నారు. మంగళవారం మండల పరిధి మిర్జాపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పట్టభద్రులతో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఒక్కొక్కటిగా అమలవుతున్న ఆరు గ్యారంటీలు ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యోగాలు, రుణమాఫీ, ఉచిత కరెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వూట్కూరి నరేందర్ రెడ్డిని భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం...

కొల్చారం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్ అన్నారు. మంగళవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వానాథన్‌తో పాటు నేతలు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, దేవన్నగారి శేఖర్, వెంకట్ గౌడ్ (గజిని), మన్నే శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, గొండ కృష్ణ, అశోక్, గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఘన విజయం ఖాయం...

కౌడిపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఆదిలాబాద్, నిజామాబాద్, ఉమ్మడి కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్‌రెడ్డి తరపున నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారాన్ని పరిశీలించడానికి ఎఐసిసి కార్యదర్శి పి.సి.విష్ణునాథ్ మంగళ వారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తరుపున కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం చాల సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వుట్కూరి నరేందర్‌రెడ్డి విజయ కేతనం ఏగురవేయడం ఖాయమని ఆయన జోశ్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మల్కజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, మండల అధ్యక్షులు పట్లోరి శ్రీనవాస్‌రావు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

-స్పోర్ట్ అథారిటి రాష్ట్ర చైర్మన్ శివసేనరెడ్డి

జహీరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు ఓట్లు అడిగే నైతిక హక్కు భారతీయ జనతా పార్టీకి లేదని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శివసేనరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి గెస్ట్‌హౌజ్‌లో నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్ పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివసేనరెడ్డి మాట్లాడుతూ ఏడాది పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులు సమస్యలను పరిష్కరించారన్నారు. బిజెపికి జై శ్రీరాం నినాదం తప్ప మరొకటి తెలియదని విమర్శించారు. కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, మండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, నియోజకవర్గ ఊత్ కాంగ్రెస్ కన్వీనర్ పి నాగిరెడ్డి, నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, ఏ భీమయ్య, న్యాయవాది బి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు పలకండి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఈ నెల 27వ తారీఖున జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ తరపున పోటీ చేస్తున్న సి అంజిరెడ్డికి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి మద్దతు పలకాలని జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు, శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం వినతి చేశారు. మంగళవారం బలరాం తన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య నివారణకు కృషి చేసే అంజిరెడ్డికి శాసన మండలి తలుపులు తట్టేలా చేసి పట్టభద్రుల సమస్యలను పరిష్కరించుకోవాలని పట్టభద్రులకు సూచించారు.

కొల్చారం మండలంలో బిజెపి ఎన్నికల ప్రచారం

కొల్చారం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యల తరపున బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమరయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్న రాజేందర్, కొల్చారం మండల అధ్యక్షులు హరీష్, కొల్చారం బూత్ అధ్యక్షులు సంతోష్, సీనియర్ నాయకులు సంగమేశ్వర్, ఓబీసీ మ

ఆదర్శ్‌రెడ్డి నివాసంలో సమావేశమైన బిఆర్ఎస్ నాయకులు

ఆదర్శ్‌రెడ్డి నివాసంలో ముఖ్యనాయకులు సమావేశం

రామచంద్రాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రామచంద్రారెడ్డి కాలనీలోని వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి నివాసంలో మంగళవారం నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్యనాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేసేందుకు, రాజకీయ కార్యకలాపాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఏప్రిల్ 27వ తేదీ నాటికి బిఆర్ఎస్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకుంటుందని, సిల్వర్‌జూబ్లీ వేడుకలు నిర్వహించేందుకు, వచ్చే రెండు నెలల్లో సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాలు తదితర అంశాలపై నాయకులు చర్చించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల అమలుపై విఫలం అయినందున ప్రజలతో కలిసి హామీల అమలుకు ఆందోళన కార్యక్రమాల నిర్వహణపై నాయకులు ముచ్చటించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్‌యాదవ్, మాజీ జడ్పీటిసి సభ్యులు కొలన్ బాల్‌రెడ్డి, గడీల శ్రీకాంత్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ఉద్యమకారులు వెంకటేష్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు.

రాములు యాదవ్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

రాములు యాదవ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో బంగారు పతకం, లాంగ్‌జంప్‌లో రజిత పతకాన్ని కైవశం చేసుకున్న పిఈటి రాములుయాదవ్‌ను మంగళవారం ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీహరి, సుజాత, మధుకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, జ్ఞానమదన్, శివభార్గవ్, ప్రభు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోర్గిలో ఉపాధ్యాయులైన విద్యార్థులు

మోర్గి పాఠశాలలో స్వయంపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని మోర్గి గ్రామంలోని మోడల్ కళాశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణ, అధ్యాపకులు, ఒక రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంజీవన్‌రావుపేటలో స్వయం పాలన

సంజీవన్‌రావు పేటలో స్వయంపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండల పరిధిలోని సంజీవన్‌రావుపేటలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.జల్లా కలెక్టర్‌గా సింధు, డిఈఓగా సంతోష్,ఎంఈఓగా అమర్‌నాథ్, ప్రధానోపాధ్యాయులుగా భవ్య, ఉపాధ్యాయులుగా విద్యార్థులు బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమయ్య, ఉపాధ్యాయులు గోపాల్, సుదర్శన్, ధర్మేందర్, లక్ష్మి, సునీతలు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు

రామాయంపేట మున్సిపాలిటీ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : రెండవ ఓపెన్ నేషనల్ కుంగ్-ఫూ ఎస్‌బిఆర్ కప్ 2025 టోర్నీలో రామాయంపేట షావోలిన్ కుంగ్-ఫూ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించారు. సోమవారం సంగారెడ్డి వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బాదర్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన ఈ పోటీల్లో పలు విభాగాల్లో పథకాలు సాధించారు. కె. శివకృష్ణగౌడ్ బ్లాక్ బెల్ట్ ఫైట్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్‌షిప్ సాధించగా, చిలుక సురేష్ ఉత్తమ పోరాటాన్ని ప్రదర్శించి బెస్ట్ ఫైటర్ అవార్డును అందుకున్నాడు. అలాగే ఆల్ కలర్ బెల్ట్ ఫైట్ విభాగంలో మాసుల ఆధ్యశ్రీ గోల్డ్ మెడల్, మాసుల సుహర్షిణి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. ఇప్పటి వరకు తమ శిక్షణతో విద్యార్థులను ప్రోత్సహించిన మాస్టర్‌లు పి.సందీప్, ఎ.ప్రశాంత్, విజయ్, స్వామిలకు బెస్ట్ ఇన్‌స్ట్రక్టర్ అవార్డులు లభించాయి. విజేతలకు శిక్షకులు సీనియర్ మాస్టర్ ఏం. శ్రీనివాస్, సీనియర్ మాస్టర్ ఎస్.కె.అహ్మద్ అభినందనలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు. మరింత మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: పట్టణంలోని అశోక్‌కుమార్ శెట్కార్ కాంప్లెక్స్‌లో బిగ్‌టివి, నేత్రం ఐ మహాన్వి కంటి ఆసుపత్రిల సౌజన్యంతో మంగళవారం ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పూజలు నిర్వహించి ప్రారంభించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు తహేర్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి, మాజీ కౌన్సిలర్ హన్మండ్లు, శంకర్‌ముదిరాజ్, మారుతి పాల్గొన్నారు.

వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

కొల్చారం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని అంసాన్‌పల్లి, దేవునివెంకటాపూర్ గ్రామాల్లో మంగళవారం ఏరువాక కేంద్రం సంగుపేట, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వరి పొలాలను పరిశీలించారు. ప్రధానంగా ఈ యాసంగిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, సాగులో పాటించవలసిన మెలకువల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త (కోఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ వరి పొలములో అక్కడక్కడ సల్ఫైడ్ దుష్ప్రభావ లక్షణాలు గమనించడం జరిగిందని, ఈ లక్షణాలు గమనించనట్లయితే పొలములో అడుగు పెట్టినపుడు బుడగల రూపంలో నీరు మారి, మొక్కను వేర్లతో బయటకి తీసినప్పుడు క్రుళ్ళిన కోడి గుడ్ల వాసన వచ్చునని, ఈ లక్షణాలకు ముఖ్య కారణం కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువగా వాడటమని, అలాగే వేర్లకు సరిగ్గా నీరు అందక పోవడమని, నివారణకు నాటు వేసిన పొలాన్ని అప్పుడప్పుడు ఆరబెడుతు ఉండాలన్నారు. అలాగే జింక్ సల్ఫేట్ 2 గ్రా/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి సూచించారు. ముఖ్యంగా నాటు వేసే 15 రోజుల ముందు రైతులు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ అనే ఎరువును పొలమంతా చల్లి

వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కలియదున్నుకోవడం వల్ల లోప లక్షణాలు రాకుండా ఉండటానికి ఆస్కారం వుంటుందని తెలిపారు. పొలంలో అక్కడక్కడ అగ్గి తెగుళ్ల లక్షణాలు గమనించడం జరిగిందని, నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా లేదా ప్రికాప్సిస్ట్రోబిన్+ట్రైసైక్లో జోల్ (గెలీలియో సెన్స) 2 మీ. లీ/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, ఏఆర్ఎస్ తోర్నాల శాస్త్రవేత్త డా. శ్రీజయ (మృత్తికా శాస్త్రం), ఇన్‌ఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి (ఏ/సీ) వినయ్ కుమార్, కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి, మండల వ్యవసాయ అధికారిణి శ్వేతా కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి, డీఏఎటీటీఎస్ వైపీ 1 ఎస్. శ్రీకాంత్, ఆయా గ్రామ రైతులు నునావత్ బాబు, సర్వన్, వినోద్, పెద్దోళ్ల లక్ష్మణ్, పరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీతయ్య గుడిని రంగులతో తీర్చి దిద్దిన దృశ్యం

శివరాత్రికి ముస్తాబైన దేవాలయాలు

రామాయంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : రామాయంపేట పట్టణంలోని సిద్దిపేట రోడ్డులోఉన్న శ్రీ రాజరాజేశ్వర దేవాలయం (సీతయ్య గుడి) శివరాత్రికి ముస్తాబయింది. పట్టణంలో అతి ప్రాచీనమైన గుడిలో సీతయ్య గుడి ఒకటి. అయితే గుడిలో కొన్ని సౌకర్యాలు లేని కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా దేవాలయ కమిటీ సభ్యుల సూచన మేరకు కొంతమంది దాతలు ముందుకు వచ్చి గుడిని అభివృద్ధి పరిచారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రికి భక్తులు ఈ గుడికి తండోపతండాలుగా వచ్చి భోలా శంకరుని కరుణాకటాక్షాలు పొందుతారు. పట్టణములో సీతయ్యగుడి అంటే తెలియని వారు ఉండరు. రామాయంపేట పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సరాఫ్ సౌభాగ్య శ్యాంసుందర్, కొత్త శ్రీనివాస్, కొత్త నాగరాజు, స్వర్గీయ గడ్డె బాలకిష్టయ్య-రుక్మమ్మ, పబ్బ శ్రీనివాస్, స్వర్గీయ బాజా నరసింహులు-లక్ష్మి, కటికె శివలాల్ తదితర దాతలు ముందుకు వచ్చి దేవాలయంలో పెండింగ్లో ఉన్న పనులను తమ సొంత ఖర్చులతో పూర్తి చేయించారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా రామాయంపేట పట్టణంలో ఉన్న శివాలయాలు ముస్తాబు అయ్యాయి. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులతో, వివిధ రకాల పూలతో దేవాలయాలను అలంకరించారు. బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు శివాలయానికి వచ్చి అభిషేకాలు చేయనున్నారు.

కొప్పోలు ఆలయం...

స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వరస్వామి దేవాలయం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం నుండి పుణ్యాహ వచనం, రుత్విక్ వరణము, అగ్ని ప్రతిష్టాపన, దుర్గా భవానికి అభిషేకం, హోమం తదితర కార్యక్రమాలు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు రాజశేఖర్ రెడ్డి, సీతారామారావు, గాండ్ల సంగమేశ్వర్, సతీష్ గౌడ్, శంకరయ్య, పరమేశ్వర్ రెడ్డి, ఆలయ పూజారులు సంగప్ప, మహేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

ఘనంగా శ్రీ అవతార్ మెహర్‌బాబా జన్మదిన వేడుకలు

రామాయంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : శ్రీఅవతార్ మెహర్‌బాబా 131వ జన్మదిన వేడుకలను రామాయంపేట పట్టణంలో మంగళవారం బాబా ప్రేమికులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 గంటలకు బాబా ప్రేమికులు సెంటర్‌కు చేరుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం 5 గంటలకు కేక్ కట్ చేయడం జరిగింది. తర్వాత భజనలు, బాబా కీర్తనలు ఆలపించారు. బాబా ప్రార్థన హారతి తర్వాత 8 గంటలకు సప్తవర్ణ పతాకావిష్కరణ చేశారు. తర్వాత దుని ప్రజ్వలన వేడుకలను రంగరంగ వైభవంగా నిర్వహించారు. బాబా ఆశీస్సులు అందరిపైన ఉండాలని, జై బాబా జై మెహర్...శ్రీ అవతార్ మెహర్ బాబా అంటూ రామాయంపేట సెంటర్‌లో ప్రేమికులు నినాదాలు చేశారు.

బాలికల విద్య కోసం స్కాలర్‌షిప్ అందజేత

నర్సాపూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మంగళవారం నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ హైదరా బాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలికల విద్యకు మద్దతుగా స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మాధవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికల కోసం విద్యా స్కాలర్‌షిప్ అందచేసేందుకు ముందుకొచ్చిన మలబార్ గోల్డ్ ట్రస్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఇలాంటి పేద విద్యార్థుల కోసం ఆలోచించి ముందుకొచ్చిన మలబార్ గోల్డ్ యజమాన్యానికి మరియు సిబ్బందికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేష చారి అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేష చారి, ప్రణీత్ మలబార్ గోల్డ్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను ప్రారంభించాలి

తలకొండపల్లి ఫిబ్రవరి 25;ప్రబాతవార్త: తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము చెన్నయ్య డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యవసాయ కూలీలు రైతులు ఉపాధి హామీ కూలీలకు అనుకూలంగా లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉందనీ తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గించడం ఉపాధి హామీ కూలీలకు ఉపాధి లేకుండా చేయడమేనని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ప్రతి జాబ్ కార్డు కు 200 రోజుల పని దినాలను కల్పించాలని దినసరి వేతనం 600 చెల్లించాలని కూలీల దినసరి బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని బడ్జెట్ లో ఉపాధి హామీ నిధులను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము తక్షణమే బడ్జెట్ సవరించి ఉపాధి హామీ కూలీలకు రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

పోలీసు బందోబస్తుపై సమీక్ష నిర్వహిస్తున్న డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికలు భారీ బందోబస్తు

-సమీక్ష సమావేశంలో డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

జహీరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఈ నెల 27వ తేదీన జరగ నున్న ఎమ్మెల్సీ ఎన్నికల(పట్టభద్రుల, ఉపాధ్యాయ) నేపథ్యంలో జహీరా బాద్ పట్టణంతో పాటు ఆయా మండల కేంద్రాల్లోని పోలింగ్ బూత్‌ల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ పోలసు ఠాణా ఆవరణలో డివిజన్ లోని ఆయా పోలీసు ఠాణా అధికారులు, సిబ్బందితో ఎన్నికల బందో బస్తుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి పోలీసులకు పలు సూచనలు, జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల ముగిసే వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కొరకు ఒక డిఎస్‌పి, ఇద్దరు సిఐలు, 10 మంది ఎస్ఐలు, 60 మంది కానిస్టేబుళ్లతో బందోబస్తును నిర్వహించనున్నట్లు డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి వివరిం చారు. కార్యక్రమంలో పట్టణ సిఐ శివలింగం, రూరల్ సిఐ జెక్కుల హనుమంతు, ఎసైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్‌చెరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల శ్రీశ్రీశ్రీ మహాదేవుని ఆలయంలో నిర్వహించే వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల పోస్టర్ ను మంగళవారం ఆలయ ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యులకు గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన శివాలయాలలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శివరాత్రి పర్వదినాన్ని నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు కొమరగూడెం వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివస్వాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

నర్సాపూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించినట్లయితే పట్టభద్రుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ మేరకు విద్యావంతులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, మండల మైనార్టీ అధ్యక్షుడు అజ్మత్, నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విందులో పాల్గొన్న స్పీకర్

శంకర్ పల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం సురభి ఎవెన్యూలోని పెద్ద మంగళారం మాజీ సర్పంచ్ చేగూరి రామకృష్ణగౌడ్ కుమార్తె వందన డాక్టర్ దినేష్ గౌడ్ వివాహ విందులో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులపై అక్షి ంతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుంభమేళా తిరుగు ప్రయాణంలో ఎల్లకొండ వాసి మృతి

నవాబుపేట ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు వారం రోజుల క్రితం వెళ్ళిన మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామానికి చెందిన వ్యక్తి తిరుగు ప్రాణంలో రైలునుండి పడిపోయి మృతిచెందిన సంఘటన మంగళవారం రాష్ట్ర సరిహద్దు వరంగలు ప్రాంతంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పుల్గారి సుదర్శన్‌రెడ్డి (65) అదే గ్రామానికి చెందిన ర్యావరెడ్డి, చంద్రశేఖర్‌లతో కలిసి రైలులో ప్రయాగ్‌రాజ్ కుంభమేళకు వారం రోజులక్రితం వెళ్ళారు. పవిత్ర స్నానం ఆచరించారు. ఈ నేపథ్యంలో సుదర్శన్‌రెడ్డి తిరుగు ప్రయాణంలో కొంత మానసిక పరివర్తనలో కొంత మార్పు కనిపించిందని ఎట్టకేలకు విడిచి పెట్టకుండా తోటివారు జాగ్రత పడుతూ ప్రయాణిసున్న తరుణంలో మంగళవారం తెల్లవారు జామున ఆయన మానసిక ప్రవర్తన కొంత ఆశ్చర్య కరంగా మారిందని కదులుతున్న రైలునుండి పడివేయాడని తెలిపారు. దీంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందినట్లు చెప్పారు. ఈ విషయాన్ని సెల్‌ఫోన్ ద్వారా కుటుంబసభ్యులకు తెలియజేశారని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు అక్కడి రైల్వే పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జాతరకు ప్రత్యేక బస్సును ప్రారంభిస్తున్న డిఎం జాకీర్ హుస్సేన్

ఏడుపాయలకు ప్రత్యేక బస్సు ప్రారంభం

జహీరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మహాశివరాత్రి పండను పురష్కరించుకుని మెదక్ జిల్లా ఏడుపాయలలో, మండల కేంద్రమైన ఝరాసంగంలో శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయాల్లో జరిగే మహాజాతరలను పురష్కరించుకుని జహీరాబాద్ ఆర్టీసి డిపో నుంచి ఆర్టీసి బస్సులను డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ మంగళవారం ప్రారంభించారు. రానున్న మూడు రోజుల వరకు ఆయా ఆలయాలకు ప్రత్యేక బస్సులను నడుపనన్నామన్నారు. ఆలయాలకు వెళ్లే భక్తులు ఆర్టీసి బస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిఎం జాకీర్ హుస్సేన్ వివరించారు.

పిహెచ్‌సిలో విద్యార్థులకు కంటి పరీక్షలు

సిర్గాపూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కస్తూర్బా గాంధీ, ట్రైబల్ వెల్ఫేర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రాష్ట్రీయ బాల్‌స్వాస్థ్య కార్యక్రమంలోభాగంగా కంటిపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మురళి, సిఎంఓ మజీద్, ఫార్మసిస్ట్ మధుకర్‌గౌడ్, ఏఎన్ఎం స్వప్న పాల్గొన్నారు.

ఉపాధి హామీలో కూలీ వేతనం పెంచాలి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకలో కూలీ వేతనం రూ. 500 పెంచాలని ఎంసిపిఐయు నారాయణఖేడ్ డివిజన్ నాయకులు కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఉపాధి హామీ పని ఏడాదికి 100 రోజులు కల్పిస్తుండటంతో కూలీలు పనులను సద్వినియోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అయితే కూలీలకు రోజుకు రూ. 100 నుంచి రూ. 150 వరకు మాత్రమే అందుకోగలుగుతున్నారని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటిన తరుణంలో 150 రూపాయల కూలీతో కుటుంబ సభ్యులు కడుపునిండా తృప్తిగా భోజనం చేయలేకపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం స్పందించి కూలీలకు రోజు500 వందల రూపాయల కూలీ అందేలా చర్యలు తీసుకోవాలని కుమార్ అధికారులకు సూచించారు.

మార్చి 17 నుంచి అధ్యాపకులకు శిక్షణ

పటాన్‌చెరు, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త: కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీవోఏ) సహకారంతో హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ), పట్టణ స్థిరత్వానికి మూలస్తంభాలుపై అధ్యాపక శిక్షణా కార్యక్రమాన్ని (టీటీపీ) మార్చి 17 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనుంది. ఇది నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో స్థిరమైన పట్టణ అభివృద్ధి యొక్క కీలకమైన అవసరాన్ని పరిష్కరిస్తుందని విశ్వసిస్తున్నారు. పూణేలోని సీవోఏటీఆర్సీ డైరెక్టర్ ప్రొఫెసర్ జయశ్రీ దేశ్ పాండే నేతృత్వంలో, గీతం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బీ.ఎన్.కీర్తి నాయుడు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు. పర్యావరణ, సామాజిక, ఆర్థిక స్థిరత్వం అనే మూడు కీలక స్తంభాలపై దృష్టి సారించడం ద్వారా సమకాలీన పట్టణ సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన జ్ఞానం, సాధనాలతో విద్యావేత్తలు, భాగస్వాములను సన్నద్ధం చేయడం దీని లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, నిర్వాహకులు, విధాన రూపకర్తలను ఒకచోట చేర్చడం ద్వారా, ఈ కార్యక్రమం భవిష్యత్ తరాలకు స్థితి స్థాపకమైన, స్థిరమైన నగరాలను సృష్టించడానికి అర్థవంతమైన చర్చలు, వినూత్న పరిష్కారాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తోంది. సామాజిక, వారసత్వ, ఆర్థిక, పర్యావరణ రంగాలలో స్థిరత్వంపై వి